కార్యకర్తలే టిడిపికి బలం: మాజీ మంత్రి నారాయణ

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్: కార్యకర్తలే టిడిపికి బలం అని మాజీ మంత్రి, టిడిపి నగరం నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ నారాయణ పేర్కొన్నారు. 6 7 డివిజన్లకు సంబంధించి జీనిగలవారివీధిలోని టిడిపి కార్యాలయంలో శుక్రవారం మాజీ మంత్రి నారాయణ క్లస్టర్ ఇంచార్జిలు, బి ఎల్ ఏ లు, బూత్ కన్వీనర్లతో రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ల చేర్పులు మార్పుల గురించి, తొలగింపుల గురించి విస్తృతంగా చర్చ జరపాలని సూచించారు. కార్యకర్తలకు ఎలాంటి ఆపద వచ్చినా ఆదుకునేందుకు టిడిపి ముందు ఉంటుందని మరోసారి ఇచ్చారు. నూతన ఓటర్ల చేర్పుల గురించి దృష్టి సారించాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్షుడు మామిడాల మధు, టిడిపి నెల్లూరు పార్లమెంటు నియోజకవర్గం అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, తెలుగు మహిళ నగర అధ్యక్షురాలు రేవతి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర



శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

శనివారం 9 డిసెంబరు 2023 8పేజీలు

క్రీడాకారులకు ప్రోత్సాహమే లక్ష్యంగా ఆడుదాం ఆంధ్రా: ఎంపీ ఆదాల

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : గ్రామీణ క్రీడాకారుల్లో దాగిఉన్న క్రీడ ప్రతిభను వెలికి తీసేందుకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం జరుగుతుందని నెల్లూరు పార్లమెంట్ సభ్యులుఆదాల ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన తన కార్యాలయంలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుండి ఎక్కువమంది క్రీడాకారులు పాల్గొనేందుకు స్ఫూర్తిగా క్రికెట్ బ్యాట్ చేత పట్టి బ్యాటింగ్ చేశారు.ప్రతి క్రీడాకారుడు ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలోతమ పేర్లనురిజిస్ట్రేషన్ చేయించుకుని వార్డు,గ్రామ,మండల, నియోజకవర్గం, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో ఆడి రాణించి తమ ప్రతిభను చాటుకోవాలని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి క్రీడాకారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ అధ్యక్షులు ఆనం విజయకుమార్ రెడ్డి, నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డిరంగారెడ్డి, పలువురు కార్పొరేటర్లు, పార్టీనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమదివస్ నిర్వహించిన ఎస్పీ

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : విధి నిర్వహణలో నిమగ్నమైఉండే సిబ్బంది యొక్క సంక్షేమమే ప్రథమ కర్తవ్యంగా భావించిప్రతి శుక్రవారం నిర్వహించే "సంక్షేమదివస్" (గ్రీవెన్సే)నిర్వహించిన జిల్లా ఎస్పీ డా.కె.తిరుమలేశ్వర రెడ్డి, జిల్లా పోలీసు కార్యాలయంలో సిబ్బంది గ్రీవెన్సునిర్వహణ. విధి నిర్వహణలో బాధ్యతగా విధులు నిర్వహించాలని, అనధికారికంగా గైర్హాజరు అవుతూ క్రమశిక్షణనుఉల్లంఘిస్తే సహించేది లేదని హెచ్చరిక చేశారు. అలాగే మీ నిర్లక్ష్యం కారణంగా మీతో పాటు మీ కుటుంబ సభ్యులు ఇబ్బందులు పడుతారు. తద్వారా ప్రమోషన్స్, ఇంక్రిమెంట్స్ నష్టపోతారు.పోలీసు సిబ్బంది సమస్యలను సమగ్రంగా విని,వెంటనే పరిష్కారానికిఆదేశించిన ఎస్పీ డిజర్టర్, సస్పెన్షన్ నుండి రిలీవ్, గ్రేడ్ ఇంక్రిమెంట్, బదిలీలు, సర్వీసు సంబంధిత సమస్యలు, డిప్యుటేషన్, భద్రత, ఆరోగ్య భద్రత, హౌసింగ్ లోను,విద్యా సంబంధిత లోనులకు సంబంధించి అపరిష్కృతంగా ఉన్న సమస్యలకు సంబంధిత అర్జీలు స్వీకరణ.సదరుఅర్జీలపై సత్వరమేపరిశీలించితగినచర్యలు తీసుకుంటామని హామీ. సిబ్బందికి వారి కుటుంబ సభ్యులకు రావల్సిన ఆర్ధిక ప్రయోజనాలకు సంబంధించి, అపరిష్కృతంగా ఉన్న పనులను తక్షణమే పరిష్కారం నిమిత్తం, తగిన సూచనలు చేసి వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు

రైతాంగాన్ని తక్షణం ఆదుకోవాలి

బిజెపి జాతీయ కార్యదర్శి సత్యకుమార్

విశాలాంధ్రబ్యూరో-నెల్లూరు: తుఫానుకు పంట నష్టపోయిన రైతాంగాన్ని తక్షణం ఉదారంగా ఆదుకోవాలని భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యదర్శి పి సత్యకుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు శుక్రవారం నెల్లూరుకు విచ్చేసిన ఆయన శుక్రవారం కోవూరు నియోజకవర్గ పరిధిలోని ఊటుకూరు. ఇనమడుగు తదితర ప్రాంతాల్లో తుఫానుకు విధ్వంసం అయిన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పదిరోజులు ముందున వర్షాలు కురుస్తాయని తెలిసిన తగిన చర్యలు చేపట్టకపోవడంలో ఏమిటని ప్రశ్నించారు. అలాగే కేవలం మాటలు ప్రకటనలు కాకుండా రైతాంగానికి అవసరమైన సౌకర్యాలు అన్ని కల్పించి తిరిగి పంటలు సాగు చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం సహాయం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి కందికట్ల రాజేశ్వరి. సీనియర్ నాయకులు పి.సురేంద్ర రెడ్డి కర్నాటి ఆంజనేయ రెడ్డి. జిల్లా అధ్యక్షుడు వంశీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తుఫాన్ బాధితులకు వెంటనే ప్రభుత్వ సహాయం అందించాలి

విశాలాంధ్ర - కావలి : తుఫాన్ బాధితులకు వెంటనే ప్రభుత్వ సహాయం అందించాలని సిపిఎం నాయకులు ఆర్డీవో ను కోరారు. శుక్రవారం ఆర్డీవోను కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి పెంచలయ్య మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు రెండు, మూడు పునరావాస కేంద్రాలు రెండు రోజులు పెట్టి అక్కడ ప్రజలకు భోజనం పెట్టి వారిని ఇళ్లకు పంపడం జరిగిందని, అధికారులు మునక ప్రాంతాలను పరిశీలించి పేదల నష్టాన్ని అంచనా వేయడంలో విఫలమయ్యారని తెలిపారు. అంతేకాకుండా బాధితులకు ప్రభుత్వ సహాయం అందించి ప్రజలను ఆదుకోవడంలో అధికారులు వైఫల్యం చెందారని, పేదల గోడు అధికారులు పట్టించుకోవడంలేదని, ఇది చాలా అన్యాయమని అన్నారు. ప్రభుత్వం తుఫాను వలన నష్టపోయిన పేదలందరికీ ప్రభుత్వ సహాయం అందించి ఆదుకోవాలని చెబుతుంటే అధికారులు, బాధితులకు ఇప్పటికీ పూర్తి సహాయం అందించలేదని, బాధితుల పట్ల అధికారుల నిర్లక్ష్యం తేటతెల్లమైందని అన్నారు. తుఫాను వలన ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ప్రభుత్వ సహాయం అందించకపోవడం చాలా విచారకరమని విమర్శించారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే జోక్యం చేసుకొని తుఫాను వలన నష్టపోయిన పేదలను పరిశీలించి, వారి నష్టాన్ని అంచనా వేసి సహాయం అందజేయాలని కోరారు. ప్రతి కూలిపోయిన ఇంటికి 25వేల రూపాయలు, పాక్షికంగా దెబ్బతిన్న ఇంటికి పదివేల రూపాయలు, ప్రతి కుటుంబానికి 50 కేజీల బియ్యం, నిత్యావసర వస్తువులు, బట్టలు ఇచ్చి బాధితులను ఆదుకోవాలని ఈ సందర్భంగా అధికారులను సిపిఎం పార్టీ గా డిమాండ్ చేశారు. బాధితులకు పూర్తిగా సహాయం అందించకపోతే బాధితులతో కలిసి ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బృందం సభ్యులు వై కృష్ణమోహన్, జి మధుసూదన్ రావు ,భోగి శెట్టి కిష్టయ్య, కె చెన్నయ్య, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ప్రధాన్‌మంత్రి గరీబ్ కల్యాణ్ యోజన పథకం కింద ఆంధ్రప్రదేశ్‌కు కలిగే లబ్ధి ఎంత? -రాజ్యసభలో వేమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : రాజ్యసభ సభ్యులువేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి శుక్రవారం రాజ్యసభలో ప్రధాన్‌మంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన పథకంపై పలు ప్రశ్నలు వేశారు. గరీబ్ కల్యాణ్ అన్న యోజన పథకం కింద పేదలకు ఉచిత ఆహార ధాన్యాల పంపిణీని మరో ఐదేళ్లకు పొడిగించడం వాస్తవమేనా?, అలా అయితే దీని ద్వారా, ఆం ధ్రప్రదేశ్ లో ప్రయోజనం పొందబోయే వారి సంఖ్య ఎంత,? 2011 జనాభా లెక్కల ప్రకారంఈపథకంరూపొందించబడినది, ఇప్పటివరకు కవర్ చేయని పేద ప్రజలకు ఈ పథకాన్ని విస్తరించాలని వివిధ రాష్ట్రాల నుంచి డిమాండ్లు వచ్చాయా.?, ఆ డిమాండ్లను దృష్టిలో ఉంచుకుని రాష్ట్రాల అభ్యర్థనలను కేంద్రం అమలు చేయడంలో ఉన్న అడ్డంకులు ఏంటని ప్రశ్నించారు. ఈ ప్రశ్నలకు కేంద్ర గ్రామీణాభివృద్ధి ఆహార,ప్రజాపంపిణీ,వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి సాధ్వీ నిరంజన్ జ్యోతి లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారు. కరోనా కారణంగా పేదలు ఎదుర్కొన్న ఇబ్బందులను తొలగించేందుకు ప్రధాన్‌మంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన పథకాన్ని తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. ఉచిత ఆహార ధాన్యాల కేటాయింపునకు ఇది అదనమని వివరించారు. 28 నెలల కాలానికి సుమారు రూ. 3.91 లక్షల కోట్ల విలువ గల సుమారు 1118 లక్షల మెట్రిక్ టన్నుల ఆహారధాన్యాలు కేటాయించబడ్డాయన్నారు. పి ఎం జి కే వై కింద అంత్యోదయ అన్న యోజన కార్డుదారులకు, ఇతర ప్రాధాన్యతా గృహాలకు ఆహార ధాన్యాలను ఉచితంగా 1 జనవరి 2023 నుంచి పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ఇక దేశవ్యాప్తంగా వచ్చే అయిదేళ్ల కాలానికి దేశంలోని 81.35 కోట్ల మంది ప్రజలకు ఉచిత ఆహార ధాన్యాలను అందించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ఇది వచ్చే జనవరి 1, 2024 నుంచి ప్రారంభం అవుతుందని, విలువ రూ. 11.80 లక్షల కోట్లుగా పేర్కొన్నారు. ఇక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పి ఎం జి కే వై పథకం కింద 2.68 కోట్ల మంది లబ్ధిదారులు లబ్ధి పొందుతున్నారని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. పథకం కింద లబ్ధిదారుల ఎంపిక కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం పరిధిలోని జనాభా అంచనా ఆధారంగా నిర్ణయించడం జరుగుతుందని చెప్పారు.

సొంత నిధులతో పాఠశాల గ్రౌండ్ చదును

విశాలాంధ్ర-ఆత్మకూరు: ఇటీవల కురిసిన తుఫాన్ వర్షాలకు ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ వెస్ట్ పాఠశాలలో పలు చెట్లు పాఠశాల భవనంపైన, ప్రహరీ గోడలపైన కూలాయి. దీనికితోడు ఆవరణ సైతం అస్తవ్యస్తంగా తయారైంది. దీంతో 16వ వార్డు వైఎస్సార్సీపీ ఇన్చార్జి ముజీబ్ తన సొంత ఖర్చులతో రెండు రోజులుగా పాఠశాలలో క్లీనింగ్ పనులు చేయిస్తున్నారు. పడిపోయిన చెట్లను తొలగించడం, పాఠశాలలో పరిశుభ్రం చేయించి గ్రావెల్ తోలి చదును చేయించారు. పడిపోయిన ప్రహరీ గోడను సైతం నిర్మిస్తున్నారు. ముజీబ్ సొంత ఖర్చులతో ఈ పని చేయిస్తుండడంతో ఎంపీపీ కేతా వేణుగోపాల్ రెడ్డి, వైస్ ఛైర్మన్ షేక్ సర్దార్లు పాఠశాలకు వెళ్లి పనులను పరిశీలించి అభినందించారు. ఎంఈఓ నజీర్ బాషా సైతం పాఠశాలను సందర్శించి రెండు రోజుల వ్యవధిలోనే పాఠశాలను శుభ్రం చేయించడం పట్ల అభినందించారు. ఈకార్యక్రమంలో కొప్పోలు చిన్నపరెడ్డి, షేక్ రహీం పాల్గొన్నారు.

పలు కార్యక్రమాల్లో కావ్య క్రిష్ణారెడ్డి

విశాలాంధ్ర – కావలి : పట్టణంలోని ముసునూరు కమ్మపాలెంలో కోడెల కృష్ణ–మనోజ్ దంపతుల నూతన గృహప్రవేశ కార్యక్రమంలో కావలి టిడిపి నాయకులు కావ్య క్రిష్ణారెడ్డి శుక్రవారం పాల్గొన్నారు. కావలి పట్టణం జనతాపేట నార్త్ కు చెందిన కాండ్ర భాస్కర్ నాయుడు – కామేశ్వరి దంపతుల కుమారుడు శ్రీకాంత్ కళ్యాణ మహోత్సవ కార్యక్రమం జమ్మలపాలెంలోని ఎస్విఆర్ గార్డెన్ కళ్యాణ మండపంలో జరుగగా, ఆ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

పోలినేనిపాలెంలో పారిశుద్ధ పనులు చేయించిన సర్పంచ్

విశాలాంధ్ర -వలేటివారి పాలెం: వలేటి వారి పాలెం మండలం లో పోలినేనిపాలెం గ్రామ పంచాయతీ లో ఈ రోజున సాయంత్రం ఉన్నత అధికారుల సూచనల మేరకు దోమల నివారణకు తీసుకునే చర్యలలో భాగంగా ఫాగింగ్ కార్యక్రమం ను గౌరవ సర్పంచ్ అనుమోలు అమరేశ్వరి అధ్వర్యంలో చేయించటం జరిగినది. ఈ యొక్క కార్యక్రమంలో ఇఒపిఆర్డి సుమంత్, యం.పి.టి.సి సభ్యులు చింతలపూడి రవీంద్ర పంచాయతీ కార్యదర్శి క్లాప్ మిత్రలు, వాలంటీర్, అనుమోలు సుబ్బారావు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఖానం రాజేంద్రన్ మృతికి సిపిఐ జిల్లా సమితి ఘన నివాళి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: కేరళ రాష్ట్ర భారత కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శిఖానం రాజేంద్రన్ మృతికి సిపిఐ నెల్లూరు జిల్లా సమితి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తుందని జిల్లా కార్యదర్శి దామా అంకయ్య తెలిపారు. శుక్రవారం సాయంత్రం ఆయన ఓ ప్రకటన విడుదల చేస్తూసిపిఐ కేరళ రాష్ట్రనాయకులు ఖానం రాజేంద్రన్ నిబద్ధత కలిగిన కమ్యూనిస్టు నాయకుడని కేరళ రాష్ట్రంలో రాష్ట్ర శాసనసభలో రెండు పర్యాయములు శాసన సభ్యుడిగా పని చేయడమే గాక ఆ రాష్ట్రంలోని ప్రభుత్వానికి ఎంతో చేయూతగా నిలిచినటువంటి మహోన్నత వ్యక్తి ఆయన మృతి కేరళ రాష్ట్రానికి గాక భారత కమ్యూనిస్టు పార్టీ తీరని లోటు అని దామా అంకయ్య అన్నారు.

ఘట్టమనేని వారి రిసెప్షన్‌కి హాజరైన ఇంటూరి నాగేశ్వరరావు

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: వలేటివారిపాలెం మండలం పోకూరు గ్రామానికి చెందిన ఘట్టమనేని శ్రీనివాసులు, రజిని కుమారుడు అశోక్ కుమార్, పద్మావతి రిసెప్షన్ కార్యక్రమం కందుకూరు పట్టణం లో శ్రీవెంగమాంబ కళ్యాణ మండపం లో జరగగా నూతన వధూవరులను కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఆశీర్వదించారు.

బ్యాంకు సిబ్బంది రక్తదానం

విశాలాంధ్ర - కావలి : కార్పొరేట్ సామాజిక బాధ్యత సేవా కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం దేశ వ్యాప్తంగా తమ బ్యాంకు ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నట్లు హెచ్ డిఎఫ్ సి బ్యాంక్ కావలి శాఖ మేనేజర్ చంద్రశేఖర్ తెలిపారు. శుక్రవారం స్థానిక తుమ్మలపెంట రోడ్డు లోని బ్యాంకులో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ గా తాము నిర్వహించిన రక్తదాన శిబిరంలో సిబ్బంది, వినియోగదారులు 21మంది రక్తదానం చేసారని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు అధికారి సుమంత్, రెడ్ క్రాస్ ప్రతినిధులు గంధం ప్రసన్నాంజనేయులు, మంగళగిరి వేణుగోపాలరావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన సంఘం నేతపై మంత్రి కక్షసాధింపు:సోమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో–నెల్లూరు: కాకాణి అక్రమాలు, కక్షసాధింపుల్లో భాగస్వాములైన వారంతా ఎలాంటి పరిస్థితులు ఎదుర్కొంటున్నారో మరిచిపోవద్దునెల్లూరులో శుక్రవారం మీడియాతో తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి గిరిజనుడికి అన్యాయం చేసిన ఐటీడీఏ పీఓకి ఫోన్ చేస్తే ఆమె ఆ కాల్ రికార్డు చేసి మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ద్వారా వైరల్ చేశారు.మనుబోలు మండలం వీరంపల్లి సబ్ స్టేషన్ లో షిఫ్ట్ ఆపరేటరుగా పనిచేసే గిరిజన యవకుడు భానుచంద్రను అకారణంగా ఉద్యోగంలో నుంచి తొలగించారుఆ పోస్టును కాకాణి అనుచరుడు రూ.5 లక్షలకు మరొకరికి అమ్మేసుకున్నాడు.తల్లి, భార్యాబిడ్డలతో కలిసి భానుచంద్ర రోజుల తరబడి సబ్ స్టేషన్ ఎదుటే నిరాహార దీక్ష చేశారు ఆయనకు గిరిజన సంఘం నాయకుడు కేసీ పెంచలయ్య సంఘీభావం తెలిపారు భానుచంద్రకు ఉద్యోగం తిరిగి ఇవ్వాలని ఎస్పీడీసీఎల్ ఎస్ఈ కార్యాలయం వద్ద కేసీ పెంచలయ్య నేతృత్వంలో గిరిజన సంఘాలతో పాటు జనసేన నేతలు నిరసన తెలిపారు.ఆ రోజు 13 మంది గిరిజన సంఘం నేతలపై క్రిమినల్ కేసులు నమోదు చేశారు అంతటితో ఊరుకోక ఐటీడీఏ లోను ద్వారా పెంచలయ్య పొందిన కారును ఎలాంటి నోటీసు లేకుండా అర్ధరాత్రి క్రేన్ తో తీసుకెళ్లిపోయారు

జిల్లాలో 40 మంది లబ్ధిదారులు కార్లు తీసుకునివుండగా ఒక్క పెంచలయ్య కారునే సీజ్ చేసి కక్షసాధింపులకు దిగారు పెంచల య్య కారును సీజ్ చేయడం సరికాదని నేను ఐటీడీఏ పీఓకు ఫోన్ చేసి తెలిపాను కోవిడ్ కారణంగా రెండేళ్లలో లోన్లు చెల్లించలేక ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులందరూ డిఫాల్టర్లు అయ్యారని, ఒక్క పెంచలయ్యపైనే చర్యలు సరికాదని అభ్యంతరం వ్యక్తం చేశాను ఆమె చాలా నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంతో, నేను పద్ధతి కాదని, ఐటీడీఏ ప్రైవేటు ఏజెన్సీ కాదని, గిరిజనుల సంక్షేమం కోసం ఏర్పాటుచేసినదని వివరించాను అన్యాయానికి గురైన ఒక గిరిజనుడికి అండగా నిలిచిన మరో గిరిజన నాయకుడిపై క్రిమినల్ కేసులు పెట్టడంతో పాటు ఏకంగా ఆయన కారును ఎత్తుకెళ్లిపోవడం సరికాదని వారించాను ఆ కాల్ రికార్డును మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి వాట్సాప్ గ్రూప్ లలో వైరల్ చేసుకుంటున్నారు .పాపం ఆయన ఒక చిన్న బిట్ కట్ చేసి పోస్ట్ చేశారు. నేను ఐటీడీఏ పీఓతో రెండు సార్లు మాట్లాడాను. మొత్తం బయటపెట్టమనండి నిబంధనల ప్రకారం కాల్ ను రికార్డు చేయడం నేరమని కోర్టు తీర్పులు చెబుతున్నాయి. ఒక గిరిజనుడని ఉద్యోగం నుంచి తొలగించాడు. అది అన్యాయమని చెప్పినందుకు 13 మందిపై కేసులు బనాయించాడు. అంతటితో ఆగక గిరిజన సంఘం నాయకుడి కారును అర్ధరాత్రి సీజ్ చేయించాడు. ఇప్పుడు పెంచల య్యతో పాటు మరో ఐదుగురిని పోలీసు స్టేషన్ లో నిర్బంధించాడు దళితులను, గిరిజనులను వేధించడం కాకాణి గోవర్ధన్ రెడ్డికి కొత్తేమి కాదు. గతంలోనూ వావిలేటిపాడులో దళితుల భూములను ఆక్రమించిన చరిత్ర గోవర్ధన్ రెడ్డిది కందమూరుకు చెందిన దళితుడిని పొదలకూరు స్టేషన్ లో చంపిన ఎస్సైని కాపాడుకుంటూ వస్తున్న పెద్దమనిషి కాకాణి అక్రమాలకు, కక్షసాధింపులకు సహకరించి ఇప్పటికే తహసీల్దార్ స్వాతి ముత్యం బుక్కయిపోయారు. ఫారెస్ట్ అధికారి మంగమ్మ కోర్టుల చుట్టూ తిరుగు తున్నారు. మంత్రి ఓఎస్డీ సరళ కూడా కోర్టు ధిక్కరణ అభియోగాలు ఎదుర్కొంటున్నారు. సర్వేపల్లి రిజర్వాయరులో జరిగిన గ్రావెల్ దోపిడీలో ఇరిగేషన్ అధికారులు పబ్లిక్ గా దొరికి పోయారు.గోవర్ధన్ రెడ్డి పాపం పండే రోజు దగ్గరలోనే ఉంది. ఆయన చేసిన తప్పులకు జైలుకు వెళ్లడం ఖాయం అని చంద్రమోహన్ రెడ్డి అన్నారు

మానవత్వం చాటుకున్న డాక్టర్ ప్రణీత్

విశాలాంధ్ర-ఆత్మకూరు : ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని 18వ వార్డులో నివాసముంటూ 30 సంవత్సరాల వయస్సుకే కదలలేక మంచానికే పరిమితమైన నాగమల్లేశ్వరి దీనస్థితిని కలిసిన ఆత్మకూరు ప్రముఖ వైద్యుడు డాక్టర్ ప్రణీత్ మరోమారు తన దాతృత్వాన్ని చాటుకున్నారు. శుక్రవారం నాగమల్లేశ్వరి నివాసానికి వెళ్లిన ఆయన రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులతో పాటు రూ.10వేలు నగదును అందచేశారు. ఆమెకు అవసరమైన కొన్ని రకాల మందులను తమ ఆసుపత్రి ద్వారా అందచేస్తామని, ఆమె ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునేందుకు అవసరమైన సిటి స్కాన్ ను ఉచితంగా తీయించి సంబంధిత మెదడుకు సంబంధించిన వైద్యనిపుణుల చేత వైద్యసేవలు అందించేందుకు తమ వంతు కృషి చేస్తామిన, భవిష్యత్తులో వారి కుటుంబానికి సహాయం చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. ఆయన వెంట వైఎస్సార్సీపీ నాయకుడు అశోక్, ఆసుపత్రి సిబ్బంది ఉన్నారు.

వానలు వరదలు వచ్చిన అప్పుడే

మున్సిపల్ అధికారుల హడావుడి

విశాలాంధ్ర బ్యూరో–నెల్లూరు: వరదలు వచ్చిన ప్రతి సారి హడావుడి చేసే చేసే నెల్లూరు నగర పాలక సంస్థ అధికారులు క్షేత్ర స్థాయి లో మాత్రం పని చేయడం లేదని నగర ప్రజలు పెద్ద ఎత్తున్న విమర్శలు గుపిస్తున్నారు. నగర పాలక సంస్థ లోని టౌన్ ప్లానింగ్ అధికారులు అవినీతి వలనే నగరం లో పెద్ద ఎత్తున్న ఆక్రమణ లు జరుగుతున్నాయని ఇందు వల్ల నగరం లోని పంటకాలువ లు మొత్తం ఆక్రమణ కు గురై రహదారులు కుంచుకో పొత్తున్నాయి.ఎన్నీ పిర్యాదు లు చేసిన ఒక్క పిర్యాదు పైన సమగ్రమగా విచారణ జరిపి చర్యలు చేపట్టిన దాకలా లు లేవని సాక్షాత్తు కార్పొరేటర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నగరం నడ్డి బొడ్డు ప్రాంతాలైన గాంధీ బొమ్మ సెంటర్ పాత జడ్పి సెంటర్. లీలా మహల్ సెంట్రరామలింగా పురం సెంటర్ల లో ఇంకా వర్షం నీరు ప్రవహిస్తుంది. కనీసం కాలువ ల దుకాణాలు కట్టి వ్యాపారం చేస్తున్న ఒక్క దుకాణం తొలగించి నీరు కాలువ లకు మల్లించ లేదు.అంటే వీరి పని తీరు ఎలా ఉందొ అర్ధం చేసుకో వచ్చు. నెల్లూరు నగర పాలక సంస్థ లోని కీలకమైన టౌన్ ప్లానింగ్ ఇంజినీరింగ్ శాఖ లో ఏళ్ల తరబడి అధికారులు ఇక్కడే ఉంటున్నారు.ఎంత మంది ఉన్నతధికారులు వచ్చిన నగ రానికి జరుగుతున్నది ఏమీ లేదని విషయం వాస్తవం కాదా

తుఫాను వల్ల నష్టపోయిన పంటలను పరిశీలించిన వ్యవసాయ శాఖ అధికారులు

విశాలాంధ్ర–వలేటివారిపాలెం: వలేటివారిపాలెం మండలంలోని నేకునాంపురం గ్రామంలో మినుము, శనగ, మిరప పంటలను కందుకూరు వ్యవసాయ సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు అనసూయ మరియు మండల వ్యవసాయ అధికారి ఎం హేమంత్ భరత్ కుమార్ రైతులతో కలిసి పరిశీలించారు. ప్రస్తుతం మినుము పంట సాఖియా దశలో నుండి పూత కాయ దశలోనూ మిరప పంట నారు నాటిన దశ నుండి కొమ్మలు ఏర్పడే దశలోనూ శనగ మొలకెత్తే దశ నుండి సాఖియా దశలో కలదు రైతులు పొలంలో నీటిని నిలవకుండా సాధ్యమైనంతవరకు కాలవలు ఏర్పాటు చేసి బయటికి పంపాలి తరువాత అన్ని పంటలకు ఎకరాకు ఒక కిలో 19:19:19 లేదా 13:0:45 రెండు లేదా మూడుసార్లు వారం రోజుల వ్యవధి లో పంటలపై పిచికారి చేసుకోవాలని కందుకూరు వ్యవసాయ సహాయ సంచాలకులు డాక్టర్ పి. అనసూయ తెలియజేశారు. వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఈ రబీ సీజన్ సంబంధించి ఈ పంట నమోదు ప్రక్రియ మొదలైనదని తెలియజేశారు అన్ని గ్రామాలు రైతులందరూ కూడా తమ పరిధిలోని రైతు భరోసా కేంద్రం నందు వ్యవసాయ మరియు ఉద్యానవన సహాయకులను సంప్రదించి ఈ పంట నమోదు చేయించుకోవలసినదిగా తెలిపారు. ఈ పంట నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే సున్నా వడ్డీ పంట రుణాలు, ఒకవేళ వర్షాలకి పంటలు దెబ్బతింటే ఇన్పుట్ సబ్సిడీ మరియు ఇతర సంక్షేమ పథకాలకు అర్హులని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకుడు వై ప్రభు మరియు రైతులు పాల్గొన్నారు.

తీర ప్రాంతాల్లో సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పర్యటన

విశాలాంధ్ర-మనుబోలు: మనుబోలు మండలం తీర ప్రాంతాలైన కట్టుపల్లి పిడూరు పాలెం తదితర గ్రామంలో సోమిరెడ్డిరాజగోపాల్ రెడ్డి గురువారం పర్యటించారు. తన తండ్రి చంద్రమోహన్ రెడ్డి ఓడిపోయిన 2015 లో తుఫాన్ సమయంలో జాతీయ రహదారి తెగిపోయినప్పుడు రేయింబవళ్ళు అక్కడే ఉండి పునరుద్ధరణ పనులు చేశారన్నారు. నేడు అధికారములో ఉండిన మంత్రి కాకాని నామమాత్రంగానే పర్యటిస్తున్నారు. తప్ప ఎటువంటి సాయం చేయడం లేదని విమర్శించారు. తాము ఓడిన ప్రజల కోసమే పని చేస్తామని, కొలనుకుదురులో రెండు కోట్ల 50 లక్షలు ఖర్చు చేసి చెరువు కట్ట పనులు చేశారని, నాణ్యత ప్రమాణాలను పాటించకుండా పనులు నాసిరకం చేయడంతో చెరువు కట్ట కోసుకుపోయి తెగే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఆక్వా రైతులకు జనరేటర్లు ఏరియేటర్లు దెబ్బతిని పోయాయన్నారు. వారిని కూడా ఆదుకోవాలన్నారు. రైతులకు సబ్సిడీపై విత్తనాలను సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం పనితీరు మార్చుకోవాలని ఆయన సూచించారు. అధికారులు పాలకులు ప్రజల పక్షాన నిలవాలని కోరారు. తుఫాను సాయం పార్టీలకతీతంగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండలాధ్యక్షుడు గాలి రామకృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి పొన్నూరు రామకృష్ణయ్య ,కసిరెడ్డి సునీల్ కుమార్ రెడ్డి పోతిరెడ్డి సునీల్ రెడ్డి, బాబుల్ రెడ్డి సూరిశెట్టి నాగేశ్వరరావు హనుమంత నాయుడు యూత్ నాయకులు నిఖిల్ కుమార్ రెడ్డి ,యంత్రపాటిమహేంద్ర, తదితరులు ఉన్నారు.

రేషన్ ,కూరగాయలు పంపిణీ చేసిన ఐఫ్‌సి ఫౌండేషన్

విశాలాంధ్ర- కందుకూరు రూరల్: కందుకూరు ఐఫ్‌సి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఈ మధ్య కురిసిన వర్షాల వల్ల ఊరిబయట ఇబ్బంది గా ఉన్న ప్రాంతాల్లో బియ్యం,కందిపప్పు, కూరగాయలు నిరుపేదలు అయిన 40 మందికి ఐఫ్‌సి ఫౌండేషన్ పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరు పేదవారికోసం సామాజిక బాధ్యతగా తోచినంత సహాయం అందిస్తే మరింత మందికి సహాయం అందించే దిశగా ఫౌండేషన్ అడుగులు వేస్తుంది అని ఫౌండేషన్ ప్రెసిడెంట్ సాజిద్ అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సెక్రెటరీ షంషీర్, ట్రెజరర్ హాఫీజ్, టౌన్ ఇంచార్జ్ అయాబ్ ఖాన్, షమ్ షుద్దీన్ పాల్గొన్నారు.

అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు:ఎంపిపి

విశాలాంధ్ర-అనుమసముద్రంపేట: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అన్నిటిని అర్హులైన ప్రజలందరికీ అందించేదంలో అధికారులు ప్రజాప్రతినిధులు సక్రమంగా పనిచేస్తున్నారని ఎంపీపీ బి పద్మజా రెడ్డి తెలిపారు. ఏఎస్ పేట మండలం పందిపాడు గ్రామంలో వికసిత భారత్ కార్యక్రమం సర్పంచ్ అధ్యక్షతన ఎంపీడీవో ఎం భాస్కర ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీపీ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలను ప్రజలకు అందిస్తున్నారని ప్రజల ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి మోడీ ఆధ్వర్యంలో 135 పథకాలను ప్రజల ఆర్థిక సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని నిర్వహిస్తున్నారని తెలిపారు. గ్యాస్ నిర్వాహకులు నజీర్ మాట్లాడుతూ ఉజాల పథకం ద్వారా 3500 విలువైన గ్యాస్ ఉచితంగా అందజేస్తున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇన్సూరెన్స్ పథకాలను వినియోగ దారులు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎల్డిఎం ప్రసాద్ తెలిపారు. ఎస్ పేట కెనరా బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి అమలు చేస్తున్న పథకం ద్వారా లబ్ధిదారులకు విరివిగా రుణాలు అందజేస్తున్నామని అర్హులైన వారందరూ ఈ రుణాలను పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీవో ఏపీఎం శాఖల అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

వరద బాధితులకు సేవలందిస్తాం

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్: వరద ప్రభావిత ప్రాంతాలలో తమ వినియోగదారు బాధితులకు సేవలందిస్తామని, రాయల్ ఎన్ ఫీల్డ్ చీఫ్ అధికారి వైసి.గులేరియా తెలిపారు. సహాయ సహకారాలు అందించడంలో ముందుంటామని తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, పుదుచ్చేరిలోని వరద ప్రభావిత ప్రాంతాలలో తమ సేవలను విస్తరించిందని తెలిపారు. ప్రకృతి వైపరీత్యాల బారిన పడిన వారికి సహాయం చేసేందుకు, సమగ్ర వాహన తనిఖీలతో పాటుగా ఉచిత టోయింగ్ సేవను అందిస్తుందని తెలిపారు. మెకానికల్ మూల్యాంకనం, బీమా క్లెయిమ్‌ల సహాయం, ప్రాసెసింగ్‌లో చురుకుగా మద్దతు ఇస్తుందని తెలిపారు. రాయల్ ఎన్‌ఫీల్డ్ సమస్త తమ డీలర్లు ఈ సవాళ్లతో కూడిన సమయంలో వారికి ముందస్తుగా సహాయం చేస్తూ, అదనపు సేవా, సంరక్షణ మద్దతును అందిస్తున్నామని తెలిపారు.

పంపిణీకి విత్తనాలు సిద్ధం

విశాలాంధ్ర- ముత్తుకూరు: తుఫాను కారణంగా దెబ్బతిన్న నారుమల్లు, నాట్లు కు రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీపై విత్తనాలు పంపిణీ చేసేది ఆయా రైతు భరోసా కేంద్రాల్లో విత్తనాలు సిద్ధంగా ఉంచాలని మండల వ్యవసాయ అధికారిని జోత్స్నారాణి తెలిపారు. శుక్రవారం మండలంలోని తాళ్లపూడి రైతు భరోసా కేంద్రంలో 1250 క్వింటాలను నిల్వ చేశామని, రైతులు వస్తే 80% సబ్సిడీతో, 20% రైతు చెల్లించే విధంగా విత్తనాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కే ఎన్ ఎం 1000క్వింటాళు , ఎన్ ఎల్ ఆర్ 3443 రకం 250 క్వింటాళ్లు విత్తనాలను రైతుల కోసం సిద్ధంగా ఉంచమన్నారు. అవసరమైన రైతులు రైతు భరోసా కేంద్రంలోని సచివాలయ వ్యవసాయ సహాయకుని వద్ద నుండి పొందవచ్చని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందుకూరుపేట ఏడి .రాజకుమార్, తాళ్లపూడి సచివాలయ వ్యవసాయ సహాయకులు శ్రీనివాసులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం: సిడిపిఓ

విశాలాంధ్ర- మనుబోలు: స్త్రీ,శిసు సంక్షేమ శాఖ వెంకటాచలం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని మనుబోలు మండలం అక్కంపేట బీసీ, కే,ఆర్ పురం జనరల్, కొలను కుదురు హెచ్ డబ్ల్యు ,వెంకన్నపాలెం హెల్పర్ జనరల్, ఖాళీ అయిన విషయం తెలిసిందే.ఈనెల 9వతేదీ నుండి నుండి 19లోపల అర్హత కలిగిన అభ్యర్థులు నుండి దరఖాస్తుల సేకరించ కోరడమైనది.10వతరగతి పాస్ కలిగిన అభ్యర్థులు మీ పంచాయతీ సచివాలయంలో ఆన్లైన్ దరఖాస్తు చేసుకోవాలని వెంకటాచలం ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ విజయలక్ష్మి శుక్రవారం తెలిపారు.

ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ

విశాలాంధ్ర-అనుమసముద్రంపేట: ఏఎస్ పేట మండల కేంద్రంలో శ్రీ బాల చౌడేశ్వరి అమ్మవారి ఆలయం ఆవరణలో అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. వేద పండితుల పూజలు అయ్యప్ప స్వామి కీర్తనలతో ఆ ప్రాంతం భక్తి భావంతో వెల్లివిరిసింది. ఏ ఎస్ పేట గ్రామానికి చెందిన అయ్యప్ప స్వాములు ఆధ్వర్యంలో పడిపూజ నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన స్వాములు ఈ కార్యక్రమంలో పాల్గొని భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామి పూజ నిర్వహించారు. స్వాములకు భక్తజనానికి బిక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారు.

గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించిన సర్పంచ్‌లు

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: చుండి గ్రామపంచాయతీ పరిధిలోని చుండి మరియు కాకర్ల పాలెం గ్రామాల్లో గ్రామ సర్పంచ్ ఇరపని సతీష్ బాబు ఆధ్వర్యంలో మరియు అమ్మపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని అమ్మపాలెం మరియు బంగారక్కపాలెం గ్రామాల్లో గ్రామ సర్పంచ్ చెన్నుబోయిన ఓబుల కొండయ్య మరియు అంకభూపాలపురం గ్రామపంచాయతీ పరిధిలోని అంక భూపాలపురం మరియు రామచంద్రాపురం గ్రామాల్లో సర్పంచ్ పెగడ ఆదిలక్ష్మి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మిచాంగ్ తుఫాను ప్రభావం తరువాత గ్రామాల్లో అంటు వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక పారిశుద్ధ కార్యక్రమాలు చేయించారు. ఈ కార్యక్రమం గ్రామ పంచాయతీ సెక్రటరీ ఊటుకూరి అనిల్ పర్యవేక్షణలో నిర్వహించారు.

నీటి సరఫరా చేస్తున్న అదాని కృష్ణపట్నం పోర్టు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : అదాని కృష్ణపట్నం పోర్టు ఆధ్వర్యంలో ముత్తుకూరు మండలంలోని పలు గ్రామాల్లో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. గత మూడు రోజులపాటు నీటి సరఫరాను కొనసాగించారు. మిచాంగ్ తుఫాన్ కారణంగా ప్రజలు తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కొనడంతో అదాని కృష్ణపట్నం పోర్టు సీఈవో జిజె రావు సూచనల మేరకు వాటర్ డిపార్ట్మెంట్ తమ ట్యాంకర్ల ద్వారా కృష్ణపట్నం, గోపాలపురం, కావలి దళితవాడ, వల్లూరు ముత్తుకూరు ఫిషరీస్ కాలేజ్ తోపాటు ముత్తుకూరు పరిసర ప్రాంతాల్లో నీటిని సరఫరా చేశారు. అదాని కృష్ణపట్నం పోర్టు సామాజిక బాధ్యతలో భాగంగా ప్రజలకు తమ వంతు సహాయ సహకారాలు అందించడంలో ముందుంటుందని సీఈవో ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వాటర్ డిపార్ట్మెంట్ మేనేజర్ రేవుశివయ్య, వాటర్ డిపార్ట్మెంట్ ఉద్యోగులు ,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

విశాలాంధ్ర-లింగసముద్రం: మండల పరిధిలోని అన్న బోయినపల్లి గ్రామ సమీపంలో గల మన్నేరు నది నుండి ఎలాంటి అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ను డ్రైవర్ను ఎస్ఐ బాజీ బాబు శుక్రవారం ఉదయం అదుపులో తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండల పరిధిలో అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక మట్టి తరలించిన కఠిన చర్యలు తీసుకుంటామని కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని హెచ్చరించారు.

ఓటు అనే ఆయుధంతో పోరాడుదాం: అబ్దుల్ అజీజ్

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : ఆయుధం లేనిపోరాటం అవివేకమని, ఓటుఅనే ఆయుధంతో పోరాడుదామని అని నెల్లూరుపార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ పిలుపునిచ్చారు. ఓటర్ నమోదు కార్యక్రమండిసెంబర్ 9వ తేదీతో ముగుస్తుండడంతో నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ ఈ ప్రకటనను విడుదల చేశారు. ఓటు రాజ్యాంగం కల్పించిన గొప్ప అయుధమని, మనం వేసే ఓటు మన భవిష్యత్తును నిర్ణయిస్తుందని, విలువలు పాటించే నాయకుడిని ఎన్నుకుని రాష్ట్ర భవితను కాపాడాలని కోరారు. ప్రతి ఓటు కీలకమేనని, ప్రతి ఒక్క టీడీపీ కార్యకర్త తమ పరిధిలోని ఓటర్లను నమోదు చేసేందుకు బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. ఓటర్ నమోదుకు కేవలం రెండు రోజుల సమయం మాత్రమే ఉందని ఓటర్ జాబితాలో ఓట్లులేని వారు,18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరూ డిసెంబర్ 9 లోపు తప్పనిసరిగా తమ ఓట్లను నమోదు చేసుకోవాలని సూచించారు.

పంటలు దెబ్బతిన్న రైతులకు ఆర్థిక సహాయం అందించాలి: బిజెపి

విశాలాంధ్ర -మనుబోలు : నెల్లూరు జిల్లాలో తుఫాన్ కారణంగా వరి నారుమల్లు దెబ్బతిన్న రైతాంగానికి ఆర్థిక సహాయం అందించాలని బిజెపి జిల్లా నేత బోల శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ రైతులకు ఎకరానికి ఒక బస్తా విత్తనాల వడ్లు అందించేందుకు సర్వే నిర్వహిస్తున్నామని అధికారులు చెబుతున్నారు. వాస్తవానికి అధిక భాగం కవులు రైతులు దుక్కి దున్ని వరి నాట్లు వేసి పిండి చల్లడానికి మరియు కూలీల ఖర్చు పది నుండి 12000 వ్యయం చేశారు. రైతులను ఉదారంగ ఆదుకోవడం అంటే విత్తనాలు ఒడ్లు ఇచ్చి సరిపుచ్చుకోవడం కాదని పేర్కొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ముఖద్వారం ఏర్పాటు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: పట్టణంలోని టీఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు శ్రీ చక్ర బజాజ్ ఆదిత్య గ్రాండ్ రెస్టారెంట్ అధినేతలు మద్దిపూడి శ్రీనివాసులు ప్రసాద్ లు వారి తల్లిదండ్రులు మద్దిపూడి పోతురాజు, పున్నమ్మ జ్ఞాపకార్థం ముఖద్వారాన్ని సొంత నిధులతో నిర్మించారు. శుక్రవారం ఉదయం స్థానిక శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమం లోఎమ్మెల్యే మహీధర్ రెడ్డి దాతలను మద్దిపూడి శ్రీనివాసులు, ప్రసాదు లను ప్రత్యేకంగా అభినందించారు.

కులగణన ఆవశ్యకతపై అవగాహన కల్పించండి: మేయర్

విశాలాంధ్ర-నెల్లూరు కార్పొరేషన్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన ప్రక్రియపై ప్రజలందరికీ అవగాహన కల్పించి, నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలో కులగణన ప్రక్రియ ప్రణాళికాబద్ధంగా జరిగేలా ప్రజా ప్రతినిధులు సహకరించాలని మేయర్ స్రవంతి సూచించారు. కులగణన అంశంపై కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, కుల సంఘాల ప్రతినిధులతో సమావేశాన్ని కార్పొరేషన్ కార్యాలయంలోని డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలామ్ సమావేశ మందిరంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వివిధ కులాల లబ్దిదారులకు అందిస్తున్న సంక్షేమ పథకాల అమలుతీరును తెలుసుకుని, ప్రజల జీవనస్థాయిని పెంచేందుకు కులగణన అత్యంత అవసరమైన ప్రక్రియ అని వివరించారు. కులగణన సర్వేలో ప్రజలు తెలిపిన కుల సమాచారాన్ని ఎలాంటి ఆధార పత్రాల ధ్రువీకరణ లేకుండానే నమోదు చేసుకుంటారని, ప్రజలు తెలిపిన కుల ఆధారంగా నూతన ధ్రువీకరణ పత్రాలు అందించబోరని మేయర్ స్పష్టం చేశారు. కొన్ని కులాలకు మన రాష్ట్రంలో గుర్తింపు లేనందున అలాంటి వారి వివరాలను ప్రత్యేకంగా నమోదు చేయనున్నారని, సమాజంలోని అన్ని వర్గాలను సర్వేలో మమేకం చేసి సమగ్రమైన సర్వే వివరాలను సేకరించేందుకు ప్రజలంతా సహకరించాలని మేయర్ కోరారు. ఈ సమావేశంలో వివిధ డివిజనుల కార్పొరేటర్లు, కుల సంఘాల సమాఖ్య ప్రతినిధులు, జిల్లా బి.సి వెల్ఫేర్ అధికారి వెంకటయ్య, అదనపు కమిషనర్ శర్మద, టి.పి.ఆర్.ఓ ప్రసాద్, నగర పాలక సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

జగనే కావాలి - జగనే రావాలి

విశాలాంధ్ర - ఉలవపాడు/ కందుకూరు రూరల్: జగన్మోహన్ రెడ్డి మరలా ముఖ్య మంత్రి కావాలనే సంకల్పంతో, జగనే కావాలి - జగనే రావాలి అనే నినాదంతో విజయనగరం జిల్లా ఎమ్మెల్సీ ఇందుకూరి రఘు రాజు విజయనగరం జిల్లాలోని శృంగవర పుకోట నుండి తిరుపతి వరకు పాదయాత్ర చేస్తున్నారు. ఈ సందర్భముగా ఉమ్మడి ప్రకాశం జిల్లా శాసన మండలి సభ్యులు తూమాటి మాధవరావుమరియు కేశవరపు జాలిరెడ్డి మరియు ఇతర గ్రామ, మండల స్థాయి నాయకులు పాదయాత్రలో పాల్గొని సంఘీభావం తెలియజేశారు.

సచివాలయాలు తనిఖీ చేసిన కమిషనర్

విశాలాంధ్ర-నెల్లూరు కార్పొరేషన్: నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని స్థానిక 24/1, 24/2, 24/3, 24/4 బర్రెలు వీధి, కనపర్తి పాడు, కల్లూరుపల్లి శ్రీలంక కాలనీ 1, 2 వార్డు సచివాలయాలను కమిషనర్ వికాస్ మర్మత్ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయాలలోని ఇన్వెక్షన్ రిజిష్టరు, నోటీసు బోర్డు, హాజరు రిజిస్టరు, స్పందన రిజిష్టరులతో పాటు వివిధ సంక్షేమ పథకాల రికార్డులను పరిశీలించారు. సచివాలయాల్లో పెండింగులో ఉన్న సేవలను గడువులోపు పూర్తి చేయాలని, సాంకేతిక అంశాలపై కార్యాలయం నుంచి నేరుగా సూచనలు పొందాలని సచివాలయాల కార్యదర్శులకు కమిషనర్ సూచించారు. ఎస్‌డిజి సర్వే, భూహక్కు సర్వే, ఎ.పి సేవా పోర్టల్ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి, సూచించిన యాక్షన్ ప్లాన్ ను అమలు చేయాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్రా పోటీల్లో ఎక్కువమంది క్రీడాకారులు, వీక్షకులను భాగస్వామ్యం చేయాలని కార్యదర్శులకు సూచించారు. తమకు నిర్దేశించిన పన్నుల వసూళ్ల లక్ష్యాలను గడువులోపు అందుకోవాలని సూచించారు.

ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : తుఫాన్ బాధితులను ఆదుకునేందుకు ఏరియల్ సర్వేలో భాగంగా తిరుపతి జిల్లా వాకాడు మండలం పాప రెడ్డి పాలెంకు విచ్చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కలిశారు. ఈసందర్భంగా చంద్రశేఖర్రెడ్డి చేస్తున్న కార్యక్రమాలను పని తీరును ప్రస్తావించిన ముఖ్యమంత్రి ఎమ్మెల్సీని అభినందించారు.

మెకానిక్ కుటుంబానికి రూ.50వేలు ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - కావలి : తన దుకాణం ముందు టైర్ మెకానిక్ గా ఉంటూ అనారోగ్యంతో మృతి చెందిన దళిత యువకుడు శ్యామ్ సన్ కుటుంబం కు ఏ సంబంధం లేని ఓ వ్యాపారి అండగా నిలిచి రూ.50 వేలు ఆర్థిక సహాయాన్ని ఆ కుటుంబానికి శుక్రవారం అందజేశారు. స్థానిక ఎల్ ఐసి కార్యాలయం సమీపంలో యంఆర్ఎఫ్ టైర్ డీలర్ మార్తల చెన్నారెడ్డి దుకాణం ముందు రోడ్ ప్రక్కన టైర్ మెకానిక్ గా జీవనం సాగిస్తున్న స్థానిక అరుంధతి వాడకు చెందిన శ్యామ్ సన్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. మంచితనంతో అందరికీ అనువుగా ఉండే శ్యామ్ సన్ మృతితో చెన్నారెడ్డి కూడా కలత చెంది, ఇద్దరు పసిబిడ్డలు ఉన్న ఆ కుటుంబం కు తన వంతుగా ఆర్థిక సహాయం అందించి, పిల్లలకు మంచి భవిష్యత్తు ఇవ్వాలని భగవంతుని కోరారు. కేవలం తన దుకాణం ముందు జీవనం సాగిస్తున్న శ్యామ్ సన్ కుటుంబం కు చెన్నారెడ్డి తన వంతుగా సాయం అందించి మానవత్వం ఉందని నిరూపించుకున్నారు.

నేడు పెన్షనర్స్ కు క్రీడా పోటీలు

విశాలాంధ్ర - కావలి : డిసెంబర్ 17వ తేదీ ఆలిండియా పెన్షనర్స్ డే పురస్కరించుకుని శనివారం ఉదయం 9 గంటలకు కావలి పట్టణం పోలీసు పెట్రోలు బంకు ప్రక్కన గల మైదానంలో పెన్షనర్లకు క్రీడా పోటీలు జరుగుతాయని పెన్షనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆకుల రమణయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెన్షనర్లందరు ఈ కార్యక్రమంలో పాల్గొనవలసినదిగా ఆయన కోరారు.

వడ్డెరను ఎస్టీ ఎస్సీల్లో చేర్చాలి

:రాష్ట్ర వడ్డెర సంఘం నాయకులు

విశాలాంధ్ర-మనుబోలు : వడ్డెర జాతిని ఎస్సీ ఎస్టీలు చేర్చాలని రాష్ట్ర వడ్డెర సంఘం నాయకులు మండల కేంద్రమైన మనుబోలు ర్యాలీశుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు అమరనాథ్ మాట్లాడుతూ వడ్డెర సంఘం రాష్ట్ర వ్యాప్తంగా 35 లక్షల మంది ఉన్నారని గతంలో రాజశేఖర్ రెడ్డి ఎస్టి ఎస్సీలో వడ్డెర జాతిని చేర్చేందుకు కృషి చేశారని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో ఏ నాయకులైతే చట్టసభల్లో వడ్డెరల గుర్తించి వడ్డెరల వైపు మాట్లాడతారో వాళ్లకే తమ సహకారం అందించడం జరుగుతుందని హెచ్చరించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి స్పందించి వడ్డెర జాతిని గుర్తించే విధంగా కృషి చేయాలని కోరారు. వడ్డెర జాతి శ్రమకు న్యాయం చేసే విధంగా ప్రభుత్వాలు నాయకులు అడుగులు వేయాలని సూచించారు. మనుబోలు వడ్డెర సంఘం నాయకులు చల్లా నవకోటి మాట్లాడుతూ వడ్డెర పాదయాత్ర తిరుపతి నుండి విజయవాడ కనకదుర్గమ్మ వరకు కొనసాగుతూ మనుబోలుకు విచ్చేయడం జరిగిందన్నారు. 1972 కు ముందు యానాదులు ఎరుకల కులంతో వడ్డెర కులం సమానంగా ఉండేదని పేర్కొన్నారు. ప్రస్తుతం వడ్డెరలను బీసీల్లో కొనసాగించడం వల్ల చట్టసభల్లో స్థానం కోల్పోయి వడ్డెర జాతి వెనుక పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో వడ్డెర కులాన్ని అన్ని విధాలుగా ఆదుకొని ఎస్సీ ఎస్టీల్లో చేర్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర నాయకులు బెల్లంకొండ శ్రీనువాసులు మాట్లాడుతూ వడ్డెర కులంలో 6 తెగలు ఉన్నాయని రెడ్డి కులం మాత్రమే అంతంత మాత్రంగా ఉందని మిగతా కులాలు అన్ని దుర్భర జీవితాలను గడుపుతున్నాయని అన్నారు. 35 లక్షలు రాష్ట్ర వ్యాప్తంగా వడ్డెర కులస్తులు ఉన్నారని తెలిపారు. ప్రభుత్వాలు గుర్తించి వడ్డెరలను ఎస్సీ ఎస్టీల్లో కలపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా వడ్డే రసం నాయకులు పాల్గొన్నారు.

ఆక్రమణలపై చర్యలు తీసుకోండి: : ఆర్డీఓకు వినతి

విశాలాంధ్ర-ఆత్మకూరు : ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని వీవర్స్ కాలనీ వద్ద భూ కబ్జాదారులు అక్రమంగా స్థలాలను ఆక్రమించుకుంటూ రాత్రి రాత్రి రోడ్ల నిర్మాణానికి మట్టి తొలరాని, అదే విధంగా జిల్లా ప్రభుత్వ వైద్యశాల వద్ద ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకుంటున్నారని, ఈ విషయమై చర్యలు తీసుకోవాలంటూ పట్టణానికి చెందిన ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ రైట్ ప్రొటెక్షన్ ఫోరం నాయకుడు షేక్ షుకూర్ ఆత్మకూరు ఆర్డీఓకు వినతిపత్రం అందచేశారు. మున్సిపల్ పరిధిలో ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని ఆర్డీఓను కోరడంతో వెంటనే ఆక్రమణలపై ఆయా శాఖల అధికారులకు ఆర్డీఓ ఆదేశాలు జారీ చేశారు. అధికారులకు చర్యలు తీసుకోవాలని సూచించడంతో తక్షణమే ఇరిగేషన్ అధికారులు వీవర్స్ కాలనీ చేరుకొని రోడ్డు ఎవరు వేశారన్న విషయంపై ఆరా తీశారు. వీవర్స్ కాలనీ వాగు పోరంబోకు స్థలాన్ని కొందరు ఆక్రమించుకొని ఇతరులకు లక్షలాది రూపాయలకు అమ్ముకుంటూ వారికి రహదారిని కూడా ఏర్పాటు చేయడానికి సిద్ధపడ్డారంటే రెవెన్యూ చట్టాలపై సంబంధిత అధికారులపై ఏమాత్రం గౌరవం లేదని చెప్పవచ్చు వీవర్స్ కాలనీ వాగు పోరంబోకులో అనధికారికంగా గృహ యజమానులపై భూ ఆక్రమణ చట్టం పరిధిలో వారిపై కేసులు నమోదు చేసి వాగు పోరంబోకు స్థలములకు రోడ్డు వేసిన ప్రైవేటు వ్యక్తుల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆర్డిఓ మధురతకు విన్నవించారు. ఆమె సానుకూలంగా స్పందించి రోడ్డు వేసిన వారిపై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటివరకు ఎన్ని ఎఫ్‌పీవోలు ఏర్పడ్డాయి:వేమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఈ రోజు రాజ్యసభలో పలు అంశాలపై ప్రశ్నలు సంధించి సమాధానాలు రాబట్టారు. కేంద్ర ప్రభుత్వ రంగ పథకంగా కొత్తగా పది వేల రైతు ఉత్పత్తి సంస్థలుఏర్పాటు అవుతున్నాయన్నది వాస్తవమా అని ప్రశ్నించారు. అలా అయితే, దాని వివరాలు,ఆంధ్ర ప్రదేశ్ లో జిల్లాల వారీగా ఏర్ప డబోయే సం ఖ్య, ఇప్పటివరకు ఏర్పడిన రైతు ఉత్పత్తి సంస్థల పనితీరు వంటి అంశాలపై సమాధానాలు అడిగారు. ఈ ప్రశ్నలకు కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి నరేంద్ర సింగ్ తోమర్ లిఖితపూర్వకంగా సమాధానమిచ్చారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా 10,000 రైతు ఉత్పత్తిదారులసంస్థలను రూ.6865 కోట్ల బడ్జెట్ వ్యయంతో ఏర్పాటు చేసేందుకు 2020 లో నిర్ణయించిందన్నారు. %భీరూ% ల ద్వారా రైతులకు వ్యవసాయ ఉత్పత్తి వ్యయం తగ్గింపు మరియు వారి ఆదాయాలను పెంచడం, వారి వ్యవసాయ ఉత్పత్తుల సముదాయం, తద్వారా వ్యవసాయ స్థిరీకరణ వైపు నడిపించేందుకు ఉపయోగపడతాయన్నారు. కేంద్రం ఒక్కో ఏర్పాటుకు రూ.18.00 లక్షలవరకు3సంవత్సరాల కాలానికి ఆర్థిక సహాయం అందజేస్తుందన్నారు. దీనికి మ్యాచింగ్ ఈక్విటీ గ్రాంట్ అదనమని వివరించారు. ఇక నవంబర్ 30, 2023 నాటికి దేశవ్యాప్తంగా 7,597 లు ఏర్పాటు చేస్తే ఆంధ్ర ప్రదేశ్ లో ఈ పథకం కింద 461లు కేటాయించబడ్డాయని కేంద్ర మంత్రి వివరించారు. వీటి ద్వారావిత్తనాలు, ఎరువులు,పురుగుమందులు మొదలైన నాణ్యమైన ఇన్‌పుట్‌ల సరఫరా, మార్కెటింగ్/అమ్మకం కోసం రైతు-సభ్యుల వ్యవసాయ ఉత్పత్తుల సముదాయాన్ని చేపట్టడం, సభ్యుల కోసం అనుకూల నియామక ప్రాతిపదికనయంత్రాలు పరికరాలను అందుబాటులోఉంచడం, క్లీనింగ్, అస్సేయింగ్, సార్టింగ్ ,గ్రేడింగ్ప్యాకేసింగ్ వంట విలువజోడింపునిచేపట్టడం వంటి విధులు నిర్వర్తిస్తాయని పేర్కొన్నారు.